క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పరిశీలన

కుంటాల: మండలంలోని కల్లూరు కేజీబీవీని గురువారం ఎంపీడీవో ఎంఏ రహీం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మొక్కలు నాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

ముధోల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా అనిల్



అనిల్‌ను సన్మానిస్తున్న సభ్యులు

ముధోల్: ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా గురువారం డాక్టర్ అనిల్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయనను ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మున్నూర్ కాపు సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, మాజీ సర్పంచ్ అనిల్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

తిమ్మాపూర్‌లో ఒకరు మృతి

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉంబిరి రాజు(37) అనారోగ్యంతో మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాజు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. బుధవారం రాత్రి ఇంటికి వచ్చి వాంతులు చేసుకోవడంతో కుటుంబసభ్యులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందాడన్నారు. మృతుని భార్య ఉంబిరి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కేజీబీవీలో వైద్యశిబిరం

దిలావర్‌పూర్: మండల కేంద్రంలోని కేజీ బీవీలో దిలావర్‌పూర్ పీహెచ్‌సీలో గురువారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది విద్యార్థినులను పరీక్షించి కొందరికి జ్వరం, చర్మ సమస్యలున్నట్లు గుర్తించి మందులు అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి వాసవి విద్యార్థులకు సూచించారు. వైద్యశిబిరాన్ని తహసీల్దార్ స్వాతి పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి వారం వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంపీఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కేజీబీవీలో పారిశుధ్య చర్యలు చేపట్టారు.

బోరు పనులు ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధిలో తాగునీటి బోరు పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం ప్రారంభించారు. తాగునీటి ఎద్దడిని నిర్మూలించేందుకు వార్డుల్లో బోర్లు వేయిస్తున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. కౌన్సిలర్ అబ్దుల్ ఖలీల్, రమేశ్, షౌకత్‌పాషా తదితరులు ఉన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



మొరం చదును చేయిస్తున్న అధికారి

సాక్షి ఎఫెక్ట్..

తానూరు: భైంసా మండలం ఇలేగాం నుంచి తానూరు మండలం ఉమ్రి (కే) గ్రామానికి వెళ్లే మార్గంలో ఇలేగాం శివారులో వంతెన వద్ద రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. దీనిపై ఈనెల 20న సాక్షిలో 'కోతకు గు రైన రోడ్డు' శీర్షికన కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి గురువారం రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

స్పందించి పరిష్కరించారు



ఫుట్‌పాత్‌ను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ శానిటేషన్ అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఫుట్‌పాత్ అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దీనిపై ఈనెల 22న సాక్షిలో అధ్వానంగా పారిశుధ్యం కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ శానిటేషన్ అధికారులు పరిసరాలను శుభ్రం చేయించి తెరిచిన మ్యాన్ హోల్స్‌ను మూసివేయించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

అమ్మ పేరిట మొక్క నాటండి

- డీఆర్డీవో విజయలక్ష్మి
- విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అధికారులు



నిర్మల్‌రూరల్: న్యూపోచంపాడ్‌లో మొక్క నాటుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి, అధికారులు

నిర్మల్‌రూరల్: ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట మొక్క నాటి సంరక్షించాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట ఒక మొక్క) నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విష యం తెలిసిందే. గురువారం 'నాటుదాం ఒక చెట్టు– అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని న్యూపోచంపాడ్ గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులకు మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గజానన్, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కడెం: ప్రతి ఒక్కరం అమ్మ పేరిట మొక్క నాటుదామని డీఆర్డీవో విజయలక్ష్మి పిలుపునిచ్చారు. నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా గురువారం కడెం ప్రాజెక్టు వద్ద సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఏపీఓ జయదేవ్, ఏపీఎం రాజారాం, ఉపాధిహామీ, ఇరిగేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కుంటాల: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట ఒక మొ క్క) నాటాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విష యం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం అధికారులు మండలంలోని అందాకూర్‌లో మొక్కలు నాటారు. పాఠశాలలు, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో ఎంఏ రహీం పేర్కొన్నారు. హెచ్‌ఎంలు రాజేశ్వర్, సిద్ధిరాం, ఏపీవో గట్టుపల్లి నవీన్, కార్యదర్శి రమ్య, టీఏ శశింధర్, ఎఫ్‌ఏ భోజన్న పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట మొక్క నాటి సంరక్షించాలని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రాధ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. రాచాపూర్‌లో పంచాయతీ సిబ్బంది



లక్ష్మణచాంద: మొక్క నాటుతున్న ఎంపీడీవో రాధ



అందకూర్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో అమీర్‌ఖాన్, ఏపీవో ప్రమీల, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, టీఏలు దినేశ్, భీమ్, ఐకేపీ సీసీ దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట మొక్కలు నాటాలని ఎంపీడీవో పుష్పలత పిలుపునిచ్చారు. నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణతోపాటు రాంపూర్, టెంబుర్ని గ్రామాల్లో మొక్కలు నాటారు. ఏపీఓ జగన్నాథ్, టీఏలు రవీందర్, సతీశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పెంబి: అమ్మ పేరిట ఒక మొక్క నాటాలని ఎంపీడీవో రమాకాంత్ అన్నారు. గురువారం మండలంలోని మందపల్లి శ్రీ హర్ష విద్యాలయంలో, గ్రామంలోని కొత్తగూడెం వాడలో నాటుదాం ఒక చెట్టు.. అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధి కూలీలతో మొక్కలు నాటించారు.



సారంగపూర్ మండలం జామ్‌లో ..

ఏపీవో రాజశేఖర్, టీఏలు, ఎఫ్‌ఏలు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సారంగపూర్: నాటుదాం మొక్క అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో గురువారం ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ అజీజ్ ఖాన్, ఏపీఓ లక్ష్మారెడ్డి, గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆంక్షల్లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

- నిరసనలు వ్యక్తం చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

కుభీర్: ఇచ్చిన హామీ మేరకు ఆంక్షలు విధించకుండా అర్హులందరికీ రూ.రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ కొమ్రేవార్, మాజీ ఎంపీటీసీలు మోహినొద్దీన్, దేవిదాస్, మాజీ సర్పంచ్ జి.బాబు, మండలాధ్యక్షుడు అనిల్ తదితరులు ఉన్నారు.

బాసర: అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్యామ్, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు పేర్కొన్నారు. అంతకుముందు రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీసి వినతిపత్రం అందించారు. నుకం రామారావు, గంగారావు, బిదిరెల్లి మాజీ సర్పంచ్ దిగంబర్ పాటిల్, సావర్గాం మాజీ సర్పంచ్ మాధవరావు, లక్ష్మారెడ్డి యూత్ అధ్యక్షుడు ఆకాష్ సంజీవరావు, మారుతి పటేల్, మహేశ్ పాల్గొన్నారు.

ముధోల్: రైతులందరికీ రూ.రెండు లక్షల రుణామాఫీ వర్తింపజేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముధోల్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గంగాధర్, విఠల్, అశోక్ రైతులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ



కుభీర్‌లో తహసీల్దార్ సోముకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రూ.2లక్షల రుణం మాఫీ చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణరావు అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ఆదేశాల మేరకు పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాల వేసి నిర్మల్ –ఖానాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఎస్సై లింబాద్రి అక్కడికి చేరుకుని ఆందోళనను విరమింపజేశారు. గౌరీకార్ రాజు, వాల్‌సింగ్, బీసీ రాజన్న, శ్రావణ్, గోపాల్, శ్రీనివాస్, సుమిత్, చంద్రహాస్, ధర్మరాజు, రాజేశ్వర్, గాంధీ, దివాకర్, మహేందర్, సరోజ, రామారావు, శేఖర్, ప్రణీత్, రాజేందర్, నర్సయ్య, మధు తదితరులు ఉన్నారు.

కుంటాల: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కుచ్చు టోపి పెట్టిందని జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ పేర్కొన్నారు. మండలంలోని అర్లి(కే) 61వ జాతీయ రహదారిపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, కుమ్మరి భాస్కర్, పెంటవార్ దశరథ్, సాగర్, వంశీ, రమేశ్, లోకేశ్వరం, కుంటాల మండలాల నాయకులు పాల్గొన్నారు.



బాసరలో నినాదాలు చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌లో ఆందోళనకారులను సముదాయిస్తున్న ఎస్సై లింబాద్రి

కడెం: రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు గురువారం కడెంలోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు, రైతులతో కలిసి నిర్మల్– మంచిర్యాల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం సమర్పించారు. జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు ఎండీ రఫీక్ హైమద్, మాజీ ఎంపీపీ రాజేశ్వర్ తదితరులున్నారు.

'నేడు పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి'

లోకేశ్వరం: సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈనెల 23న శుక్రవారం పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి.. జీవో 28 ప్రతులను కాల్చి వేయాలన్నారు. సురేశ్, భోజన్న, భాస్కర్, ఎర్రన్న, సంజీవ్, శివరాజ్, నర్సయ్య తదితరులున్నారు.

కుభీర్: ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం



లోకేశ్వరంలో మాట్లాడుతున్న కృష్ణారావు

జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చొండి, పల్సి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు సురేశ్, నాయకులు సంజీవ్, భాస్కర్‌రెడ్డి, భోజన్న, ఎర్రన్న, నర్సయ్య, శివరాజ్ తదితరులు ఉన్నారు.

నీటి కాలువలో పడి రైతు మృతి

దిలావర్‌పూర్: ప్రమాదవశాత్తు నీటి కాలువలో పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలోని మాడేగాం పంచాయతీలోని కదిలి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, ఎస్సై రాజేశ్వర్‌గౌడ్ వివరాల ప్రకారం.. కదిలి గ్రామానికి చెందిన గైక్వాడ్ అశోక్(43) బుధవారం రాత్రి అడవి జంతువుల బారి నుంచి తన పెసర పంటను కాపాడుకునేందుకు ఇంటి నుంచి వెళ్లాడు. గురవారం తెల్లవారుజాము వరకు ఇంటికి రాకపోవడంతో సోదరుడు చేను వైపు వెళ్లి చూడగా పక్కనే ఉన్న కాలువలో శవమై తేలాడు. మృతుడి కుమారుడు ఆకాశ్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఆర్‌ఓఆర్ బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ

దిలావర్‌పూర్: ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చే ఆర్‌ఓఆర్ బిల్లుపై రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. గురువారం తహసీల్దార్ బి.స్వాతి తన కార్యాలయంలో ప్రజలకు బిల్లులోని అంశాలను వివరించి అభిప్రాయాలను స్వీకరించారు. నూతన బిల్లును ప్రజలు తెలుసుకొని తమ అభ్యంతరాలను వెల్లడించవచ్చని తహసీల్దార్ పేర్కొన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రమేశ్, రైతులు గుణవంత్ రావు, ధనె రవి, సప్పల ముత్యం, ముస్కు నవీన్ రెడ్డి, దాసరి భూమేశ్, సప్పల రవి, కోడె శ్రీనివాస్, మహిపాల్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాల కోసం వినతి

ఖానాపూర్: తకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు విడుదల చేయాలని అటవీశాఖ పరిధిలో విధులు నిర్వహించే బేస్‌క్యాంపు, యానిమల్ ట్రాకర్ సిబ్బంది కోరారు. గురువారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఎఫ్‌డీవో భవానిశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఔట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న బేస్‌క్యాంపు వాచర్లతోపాటు యానిమల్ ట్రాకర్లు, చెక్‌పోస్టు సిబ్బంది ఆరు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతకముందు డివిజన్ పరిధిలోని ఎఫ్‌ఆర్‌వోలకు వినతి పత్రాలను వేర్వేరుగా వారి కార్యాలయాల్లో అందించినట్లు పేర్కొన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు నారపాక స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగావత్ ఉపేందర్, నాయకులు ఎం.రమేశ్, రాజేశ్, భీంరావు, కృష్ణ, గంగారావు, వినోద్, తదితరులు ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

తానూరు: స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐకేపీ ద్వారా బ్యాంకులో పొందిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఏపీఎం నారాయణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య మహాసభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. 2023–24 ఆర్థిక సంవత్సరం లావాదేవీలు, మిగులులోటు, ప్రణాళికలపై చర్చించారు. సీసీలు భోజన్న, సాయినాథ్, అకౌంటెంట్ దత్తాత్రి, ఆపరేటర్ శ్రీనివాస్ ఉన్నారు. తానూరు మండల సమాఖ్య కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా ఎం.సువర్ణ, ఉపాధ్యక్షురాలిగా వైశాలి, కార్యదర్శిగా వందన, సహాయ కార్యదర్శిగా ఎం.సాగరబాయి, కోశాధికారిగా ప్రతిభ ఎన్నికయ్యారు.

వరిలో కాండం తొలుచుపురుగు

సోన్: వరి పంటను కాండం తొలుచు పురుగు ఆశిస్తుందని.. రైతులు సకాలంలో గుర్తించి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో వినోద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహేశ్ పొలాన్ని పరిశీలించారు. పురుగు నివారణకు కార్‌టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

రైతుల వివరాలు సేకరణ

సోన్: మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద గురువారం బీజేపీ నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రుణం మాఫీ కాని రైతుల వివరాలను సేకరించారు. బీజేపీ నాయకులు హరీశ్‌రెడ్డి, గంగారెడ్డి, అశోక్, నరేశ్, నర్సయ్య, శ్రీనివాస్, రమణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించండి

కుభీర్: అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరించాలని డీపీవో సుదర్శన్ పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పారిశుధ్యంపై దృష్టి సారించి దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. స్థానికసంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఓటరు జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై అధికారులు దృష్టి సారించాలన్నారు. 2020 కంటే ముందు ప్లాట్లు కొన్నవారు క్రమబద్ధీకరించుకునేలా చూడాలని



మాట్లాడుతున్న డీపీవో సుదర్శన్ పటేల్

పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ సింగ్, ఈవో రాజేశ్వర్, కారోబార్లు పి.బాబు, ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

భైంసాలో ఇసుక డంప్‌లు స్వాధీనం

భైంసాటౌన్: పట్టణంలోని మూడు ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను గురువారం సీజ్ చేసినట్లు పట్టణ సీఐ డి.రాజారెడ్డి తెలిపారు. ఎస్సై ప్రదీప్, ఏఎస్సై లింగురాం బృందంతో తనిఖీలు నిర్వహించగా సిటీ కాంటా, రిలయన్స్ జియో పెట్రోల్‌పంప్, పాత ఆర్టీవో చెక్‌పోస్ట్ ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పట్టణానికే చెందిన మహ్మద్ అక్తరుద్దీన్, సయ్యద్ ఫెరోజ్, అబ్దుల్ అఫ్సర్, మహ్మద్ అల్మాస్, అబ్దుల్ అఫ్సర్, సయ్యద్ అఫ్రోజ్, ఖలీల్ అహ్మద్, నారాయణకు చెందిన ఎనిమిది డంప్‌లను సీజ్ చేసి.. మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలించినా.. నిల్వ ఉంచినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

దిలావర్‌పూర్: రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీఓ రమేశ్ సూచించారు. గురువారం పంచాయతీ అధికారులు మండల కేంద్రంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వార్డుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది కొరత నేపథ్యంలో మండలంలోని ఐదు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని తీసుకొచ్చి పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించి వాటిని కూల్చేయాలని.. లేకుంటే పంచాయతీ ఆధ్వర్యంలో కూల్చేస్తామని యజమానులను హెచ్చరించారు. ఎంపీఓ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కారోబార్లు నాగరాజశేఖర్, సంతోష్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మామడ: మురుగునీటిని తొలగించి.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి అరుణ్ అన్నారు. గురువారం మండలంలోని జయరాంతండాలో డ్రైడే, వైద్యశిబిరం నిర్వహించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిబిరంలో 97 మందికి వైద్య



దిలావర్‌పూర్‌లో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ రమేశ్

పరీక్షలు నిర్వహించి.. 47 మంది రక్త నమూనాలను సేకరించారు. ఈ శిబిరాన్ని ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డి సందర్శించారు. వైద్యుడు శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని హిప్నెల్లి, వడ్గాం గ్రామాల్లో ఎంపీడీవో అబ్దుల్ సమద్ పర్యటించారు. మురికి కాలువలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈజీఎస్ ఏపీవో గంగాధర్, కోఆప్షన్ మాజీ సభ్యుడు గోవింద్‌రావ్ పటేల్, టీఏ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన

నర్సాపూర్(జి): భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో దాఖలైన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను గురువారం రెవెన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంతోపాటు నసీరాబాద్ శివారులో ఎల్‌ఆర్‌ఎస్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న ప్లాట్లను పరిశీలించి క్రమబద్ధీకరణకు ప్రత్యేక యాప్‌లో వివరాలు నమోదు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఆర్‌ఐ వేణుగోపాల్, నీటిపారుదల శాఖ ఏఈ గంగాధర్,



యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

పంచాయతీ కార్యదర్శులు వీణారెడ్డి, నవనీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' డబ్బుల కోసం పాట్లు

- బోల్సా పోస్టాఫీసుకు బీపీఎం లేక అవస్థలు

తానూరు: తమ ఖాతాల్లో కూలీ డబ్బులు జమైనా తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. భైంసా మండలం మాగాం పోస్టాఫీసు బీపీఎం.. తానూరు మండలం బోల్సా పోస్టాఫీస్‌కు ఇన్‌చార్జి బీపీఎంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. వారంలో మూడు రోజులు మాత్రమే బోల్సాలో పని చేస్తుండటంతో ఉపాధి పనులకు సంబంధించిన కూలీ డబ్బులు తీసుకునేందుకు బోల్సా పోస్టాఫీసు పరిధిలో ఝరి(బి), బోల్సా, ఉమ్రి(కే), బెంబర, బోరిగాం, వడ్‌ఝరి(బి), ఝరి(బి)తండా గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజులకోసారి బీపీఎం బోల్సాకు రావడంతో కూలీలు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. 12 గంటలు దాటితే డబ్బులు



బోల్సాలో పోస్టాఫీసు వద్ద ఉపాధి కూలీలు

ఇవ్వడం లేదని నిత్యం కార్యాలయం చుట్టూ తిరుగుతూ అలసిపోతున్నామని కూలీలు వాపోతున్నారు. మే నెలలో చేసిన పనుల డబ్బులు ఖాతాల్లో జమయ్యాయి. గురువారం డబ్బుల కోసం ఝరి(బి), వడ్‌ఝరి(బి) గ్రామానికి చెందిన 30 మంది కూలీలు పోస్టాఫీసు వద్దకు వచ్చారు. బీపీఎం రాకపోవడంతో గంటల తరబడి నిరీక్షించి ఇళ్లకు వెళ్లారు. అధికారులు రెగ్యులర్ బీపీఎంను నియమించాలని ఉపాధి కూలీలు వేడుకుంటున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. వెలగని వీధిదీపం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని రెండోవార్డులో కొన్ని రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. దీంతో కాలనీవాసులు అంధకారంలో మగ్గుతున్నారు. అసలే వర్షాకాలం రాత్రి సంచరించే పాములు, ఇతర విషకీటకాలతో ముప్పు పొంచి ఉందని.. అధికారులు వీధిదీపం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: తిరుపతిరెడ్డి, ప్రత్యేకాధికారి, ఫోన్: 99481 11574



నేడు ధర్నా

లక్ష్మణచాంద: అర్హులకు రుణమాఫీ చేయాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, రామారావ్ పటేల్ ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నారు. బీజేపీ నాయకులు పాల్గొనాలని అడ్వాల రమేశ్ ఓ ప్రకటనలో కోరారు.